06ATP27_06ATP27.qxd 12-05-2023 PM 11:24 Page 1



# గాలి, వాన బీభత్సం

- ఎగిరి పోయిన షెడ్డు- నేలకొరిగిన నేరేడు, బొప్పాయి చెట్లు
- విరిగిన కరెంటు స్థంభాలు- రూ. 20లక్షల వరకు ఆస్తినష్టం


గాలికి ఎగిరిపోయిన రేకులషెడ్డు

**బత్తలపల్లి, మే 12 ప్రభాతవార్త :** మండలంలోని పలుగ్రామాలలో గురువారం సాయంత్రం గాలి, వాన సృష్టించిన భీభత్సానికి రైతులు సాగుచేసిన పలు పంటలు నేలకొరగగా, షెడ్లు ఎగిరిపోయాయి, విద్యుత్ స్థంభాలు విరిగిపోయాయి. దీంతో రూ. 20లక్షల వరకు ఆస్థి నష్టం వాటిల్లి వుంటుందని రైతులు వాపోయారు. మండలంలో గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున గాలి, వాన కురిసింది. మండలంలోని అప్పరాశ్చెరువు రెవెన్యూ విలేజిలో తంభాపురం గ్రామంలో రైతు సానే నాగేష్ రెడ్డి పొలం వద్ద నిర్మించుకున్న రేకుల షెడ్డు పూర్తిగా ఎగిరిపోగా, షెడ్డులోని సామాన్లు మొత్తం తడిసిపోయాయి. దీంతో నాగేషుకు రూ. 2లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రైతు సానే భాస్కర్‌రెడ్డి 4.60ఎకరాలలో 4వేల బొప్పాయి మొక్కలు సాగుచేయగా, మూడువేల మొక్కలు వేర్లతో సహా పైకి వచ్చి నేలవాలాయి. రూ. 3లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. మరో రైతు రమణారెడ్డి తన పొలంలో 15 నేరేడు చెట్లు వుండగా అవి నేలకొరిగాయి. నేరేడు కాయలతో వున్న చెట్లు నేలకొరగడంతో రూ. 2లక్షలకు పైగా నష్టం వాట్టిల్లిందన్నారు. మరో రైతు ఈశ్వర్‌రెడ్డి పొలంకు ఏర్పాటు చేసిన విద్యుత్‌లైనుకు ఒబంధించి 5 కరెంటు స్థంబాలు నేలనేలకొరిగాయి. గాలి, వానకు పలు చోట్ల పంటలు దెబ్బతినగా, విద్యుత్ లైన్లు తెగపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు. గాలి, వానకు పంటలు దెబ్బతిన్నాయన్న విషయం తెలుసుకున్న విఆర్ఓ రవికాంత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని పంటలను పరిశీలించి, నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేధించారు. గాలి, వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి వైకాపా మండలకన్వీనర్: మండలంలోని అప్పరాశ్చెరువు రెవెన్యూ విలేజిలో గురువారం రాత్రి కురిసిన గాలితో కూడిన వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, తంభాపురం సర్పంచ్ సానే జయచంద్రారెడ్డిలు రైతులతో కలసి పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకుపోయి, రైతులకు మేలు జరిగేలా చూస్తామన్నారు.


గాలి, వానకు నేలకొరిగిన బొప్పాయి పంటను పరిశీలిస్తున్న వైకాపా మండల కన్వీనర్, తంభాపురం సర్పంచు, విఆర్ఓ

# వాల్మీకి బోయల ద్రోహి జగన్


ముఖ్యమంత్రి చిత్రపటాలను దగ్ధం చేస్తున్న తెదేపా వాల్మీకి నాయకులు

**కొత్తచెరువు, మే 12, ప్రభాతవార్త :** బోయలను ఎస్‌టి జాబితాలోకి పునరుద్ధరించే అంశంలో జివో నెంబర్ 52 అసెంబ్లీ తీర్మాణంతో బోయలకు ఒరిగిందేమీ లేదని, బోయల ద్రోహి ముఖ్యమంత్రి జగన్ అంటూ శ్రీసత్యసాయి జిల్లా తెదేపా వాల్మీకి సాధికారతకమిటీ అధ్యక్షులు బోయరామాంజినేయులు, పుట్టపర్తి నియోకవర్గం తెదేపా వాల్మీకి సాధికారతకమిటీ అధ్యక్షులు బండ్లపల్లి రాజులు పేర్కొన్నారు. శుక్రవారం వీరి ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ, ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో మరోసారి వాల్మీకులను మోసం చేయడానికి ముఖ్యమంత్రి కాలయపనచేసే కుట్రలో భాగమే ఈ జీవో అన్నారు. వాల్మీకుల ద్రోహి జగన్ అంటూ ముఖ్యమంత్రి చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని ఆయనతోనే వాల్మీకుల ఎస్‌టి పునరుద్ధరణ సాధ్యమౌతుందన్నారు. ఈకార్యక్రమంలో సుబ్బరాయుడు, నారేపల్లి రామచంద్ర,లింగమయ్య, డ్రైవర్ కేశవ, నరసన్న, రవి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌పిని సన్మానించిన సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తిరూరల్, మే 12, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా పుట్టపర్తి డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవన్‌ను శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శుక్రవారం సన్మానించారు. డిఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలుసుకొని భగవాన్‌సత్యసాయి బాబా చిత్రపటాన్ని అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చెన్నకేశవులు, అమ్మినేని కేశవనాయుడు, కంబాలపర్తి ప్రకాష్‌నాయుడు, ఆరోవార్డు ఇన్‌చార్జ్ బేకరీనాయుడు, లక్ష్మినరసింహ, అంజి, సుధాకర్, సాయి ప్రసాద్, హరి తదితరులు పాల్గొన్నారు.


డిఎస్‌పిని సన్మానిస్తున్న సామకోటి ఆదినారాయణ, తెదేపా నాయకులు దృశ్యం

# జీవో నెంబర్1 రద్దు పట్ల హర్షం


కేక్ కట్ చేసి హర్షం వెలిబుచ్చుతున్న సామకోటి, తెదేపా నాయకులు

**పుట్టపర్తిరూరల్, మే 12, ప్రభాతవార్త :** ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1ను రాష్ట్ర హైకోర్టు రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడం పట్ల శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హర్షం వెలిబుచ్చారు. ఫ్యాక్షన్ పాలనపై ప్రజా స్వామ్యం గెలిచిందని, పాదయాత్ర, ర్యాలీ, సభలకు ఆటంకం కలిగించడం ఇక సరికాదన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, హిట్లు, ముసోలినీ వంటి నియంతల పాలన ఒక చెల్లదని వ్యాఖ్యానించారు. జోవి నెంబర్ 1ను అడ్డు పెట్టుకొని రాక్షస పాలన సాగిద్దామనుకున్న ముఖ్యమంత్రి కలలపై హై కోర్టు చెంప పెట్టు అని, ఇకనైనా రాజ్యాంగాన్ని గౌరవించాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అమ్మినేని కేశవనాయుడు, పుట్లపోతన్న, పాపారెడ్డి(నాగేంద్ర), సీకాయి కుంటపల్లి పీట్ల రమణ, అంజినాయుడు, సుధాకర్, లెక్కల ముత్యాలు, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకౌంటింగ్‌లో ప్రాథమిక అంశాలు, నూతన పోకడలపై శిక్షణ

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త :** ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో 'అకౌంటింగ్‌లో ప్రాథమిక అంశాలు, నూతన పోకడలపై' ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతోందని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాల కామర్స్ అధ్యాపకులు బి.రామాంజినేయులు (93987 39043), డి.ప్రభాకర్ (99085 17797), జె.నాగేంద్రరెడ్డి (89197 68827) యు.సీతారామ్‌గుప్త (90525 66942)లకు సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు


చార్ట్ చూపించి చిన్నారి విద్యాను పరిశీలిస్తున్న కలెక్టర్

**పుట్టపర్తిరూరల్, మే 12, ప్రభాతవార్త :** చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండల రూరల్ పరిధిలోని కప్పలబండలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజూ మెనూ ప్రకారం బోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల హాజరును పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రానికి ఎన్ని గుడ్లు వచ్చాయి? స్టాక్ బ్యాలెన్స్, బుక్ బ్యాలెన్స్ ఎంత? అనేది తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలను విద్యార్థులతో ముచ్చటించి తెలుసుకున్నారు. చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు మంచి విద్యను బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్‌కుమార్, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

# ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తే దోమ పుట్టుకను నియంత్రించవచ్చు


సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మనాయక్

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త :** ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించడం ద్వారా దోమ పుట్టుకను నియంత్రించవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మనాయక్ అన్నారు. మండల పరిధిలోని రాయంపల్లి, నెరమెట్ల గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి సచివాలయ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మనాయక్ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్‌లను నివారించడానికి దోమలు పుట్టకుండా అదుపు చేయడం, దోమలు కొట్టకుండా చూసుకోవడం, దోమ కాటుకు గురైతే సరైన మందులు తీసుకోవడం ముఖ్యమన్నారు. ఇంట్లోని నీటిని నిలువ చేసే పాత్రలు, డ్రమ్ములు, తొట్టెలను ప్రతి శుక్రవారం శుభ్రంచేసి ఒక రోజంతా ఎండలో ఆరబెట్టడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదరి : హనుమతరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, లలిత, సలీమా బేగం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ రూప. నాగ సురేఖ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

-మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రానికి తరలింపు

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త :** పట్టణ శివారు బూత్‌మాల్ కొండవద్ద శుక్రవారం ఉదయం ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు బలంగా ఢీకొనడంతో బళ్లారికి చెందిన గోవిందు, పాల్తూరుకు చెందిన ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. గోవిందు బళ్లారి నుండి కూడేరుకు పెళ్లికు వెళుతున్నాడని, ఎదురుగా వచ్చిన ప్రసాద్ ఉరవకొండ నుండి పాల్తూరు వెళుతున్నట్లు తెలిసింది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.


గాయపడిన గోవిందు, ప్రసాద్

# ప్రభుత్వ ఐటీఐలో సీట్లకై ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

-ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను మొదటి విడత కౌన్సెలింగ్‌లో వివిధ ట్రేడుల్లో సీట్లకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు ఈనెల 10వ తేదీ నుండి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడుతాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు దగ్గరలోవున్న ప్రభుత్వ ఐటీఐలో తమ ఒరిజినల్ సర్టిఫికేట్లను తీసుకెళ్లి వెరిఫికేషన్ చేయించుకోవాలని, వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు మాత్రమే మెరిట్ లిస్టులో ఉంటారన్నారు. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ ఐటీఐలలో, ఒకటి కంటే ఎక్కువ జిల్లాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించిగానే ప్రింట్ అవుట్ నిమిత్తం కంప్యూటర్ రిజిస్ట్రేషన్ నంబర్‌తోపాటు అక్నాలిజిమెంట్ రిసిప్ట్ జనరేట్ అవుతుందని ఆ రిసిప్ట్‌ను వెరిఫికేషన్ సమయంలో తీసుకురావాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల్లో పొరపాట్లు ఉన్న అభ్యర్థులు వెరిఫికేషన్‌కు వచ్చే లోపే తమ యొక్క సమాచారం రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, హాల్ టికెట్ నంబర్‌తో మార్పు (ఎడిట్) చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 99851 46746, 98492 45925కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# రైతుసంఘం ఆధ్వర్యంలో పంటల పరిశీలన


వరి పంటను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు టౌన్, మే 12 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రైతుల ఆధ్వర్యంలో మండలంలోని వైటిచెరువు గ్రామంలో మొక క్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గుంతకల్లుతో పాటు బికెచెరువు, నాగసముద్రం, గుత్తి, పామిడి, తదితర మండలాల్లో వందలాది ఎకరాల్లో అరటి, మొక క్కజొన్న, వరి, తదితర పంటలను రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామురాయల్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, రైతుసంఘం నాయకులు ఉమర్‌బాష, సిపిఐ పట్టణ కార్యదరి ్శ ఎస్ఎండి గౌస్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ఆఫీసును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్


కలెక్టర్ ఆకస్మిక తనఖీ

**రొద్దం,మే 12,ప్రభాత వార్త:** రొద్దం ఎంపీడీఓ ఆఫీసును ఆకస్మిక తనిఖీ చేసిన సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆనంద్ బాబు. రొద్దం మండల సమస్యలను కలెక్టర్ దృష్టికి తెలియజేసిన ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛా ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి రొద్దం పెద్ద చెరువు కట్ట మరువు నీటికి ధ్వంసం అయినది.దానిని వెంటనే రిపేరు చేయించాలని కలెక్టర్ గారికి తెలియజేయండం జరిగింది. ఈ సారి మరువ పారితే చెరువు కట్ట తెగిపోయే అవకాశముంది.కనుక దినిని వెంటనే పునరుద్దరించాలని కలెక్టర్‌కు తెలియజేయడమైనది.

# ప్రజా సమస్యలపై మండల మీట్‌లో చర్చ

**అమరావురం, వే 12,ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ మునిస్వామి, జడ్పిటీసీ స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.వ్యవశాయ అధికారి మంజునాథ్ వ్యవశాయం యెక్క ప్రగతిని వివరించారు.ఖరీఫ్ సీజన్‌కు గాను రైతులకు వేరుశనగ విత్తన కాయలను పంపిణి చేస్తామన్నారు.అనంతరం ఆరోగ్యశాఖ ద్వారా అందే సేవలను డాక్టర్ అంబరీస్ సభలో వివరించారు.అమరాపురం,హేమావతి,పిహెచ్‌సిలను ఏర్పాటు చేసిన కూడా డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని సభ్యులు సభాదృష్టికి తిసుకోచ్చారు.అమరాపురం పిహెచ్‌సి నందు డాక్టర్లు సంబందిత స్టాఫ్ నర్సులు సక్రమంగా విధులు నిర్వహించని కారణంగా గత 15రోజుల్లో వివిద అనరోగ్యల పాలై ముగ్గురు మృతిచెందినట్లు సభ్యులు నారాయణ,హనుమంతరాయులు పేర్కొన్నారు.ప్రభుత్వం వైద్యారంగానికి ప్రధాన్యత కల్పిస్తున్నా కూడా వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని వారు పేర్కొన్నారు.రహదారులు మరియు భవనాలశాఖ మరియు పంచాయితీ రాజ్ శాఖ హాజరు కాకపోవడం పట్ల సభ్యులు అసహనాన్ని వ్యక్తం చేశారు.విద్యా శాఖ పట్ల ఎంఈఓ సత్య నారాయణ వివరించారు.ఆర్‌డిటి అధికారులు పుట్టపర్తిసర్వీసును పునరిద్దరించాలని అదేవిదంగా మడకశిర,అమరాపురం వయా హేమావతి,మెరుబాగల్, గుడిబండ 4సింగల్ సర్వీసును ప్రారంభించాలని కోరారు.అమరాపురం నకు కలెక్టర్ విచ్చేయడం ద్వారా సభ త్వరలోనే ముగిసింది.ఈ కార్యక్రమానికి ఎంపీటిసీలు,సర్పంచ్‌లు,గ్రామ కార్యదర్శిలు,సచివాలయం సిబ్బంది,వివిద శాఖల అధికారులు పాల్గోన్నారు.


సమావేశ దృశ్యం

# ఎల్ఆర్‌సి డ్యాన్స్ మరియు యాక్టింగ్ ఆకాడమి ప్రారంభం


ఫిలిమ్ డైరెక్టర్లకు సన్మాణ దృశ్యం

**అమరావురం, వే 12,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అమరాపురం నందు ఆర్‌టీసీ బస్ స్టాండ్ వెనుక భాగాన ఎల్ఆర్‌సి డ్యాన్స్ మరియు యాక్టింగ్ ఆకాడమిని శుక్రవారం అమరాపురం గ్రామ పేద్దలు మరియు సీని డైరెక్టర్ యాక్టింగ్ మూవింగ్ డైరెక్టర్ మనోహర్ కామ్‌పల్లి మరియు కర్ణాటక రక్షణా వేధిక అధ్యక్షులు మధు,మాజి ఎమ్మెల్యే ఈరన్న,మాజి జడ్పిటిసి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆకాడమిని ప్రారంభంచిన అనంతరం మనోహర్ కామ్‌పల్లి మరియు సౌత్‌ఫిలిమ్ డైరెక్టర్ మాచంద్రులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన అమరాపురం నందు అత్యున్నతమైన ఎల్ఆర్‌సి డ్యాన్స్ ఆకాడమిని ప్రారంభించడం పట్ల రవిచంద్రను అభినందించారు.అసిస్టెట్ కోరియోగ్రాపర్‌గా మరియు డ్యాన్సర్‌గా సినిమాల్లో పనిచేసిన రవిచంద్ర ఈ ఆకాడమిని ప్రారంభించడంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఏమ్‌డి రవిచంద్ర మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కళానైపున్యాన్ని అందించడానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వీనియోగం చేసుకోవాలని అయన కోరారు.విచ్చేసిన వక్తలకు సన్మాణ కార్యక్రమం నిర్వహించారు.

# మండలంలో వివిధ సమస్యలపై జనసేన అధినేతకు వినతి

-జనసేన మండల అధ్యక్షులు గోపాల్


మాట్లాడుతున్న తలారి గోపాల్

**విడపనకల్లు, మే 12 ప్రభాతవార్త :** మండలంలో పలు రకాల సమస్యలపై శుక్రవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జనసేన అధినేతకు వినతిపత్రం అందచేసినట్లు జనసేన మండల అధ్యక్షులు తలారి గోపాల్ తెలిపారు. మండలంలోని సమస్యలు తీర్చడంలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తోందన్నారు. ఆయన మాట్లాడుతూ విడపనకల్లు మండలం కర్నాట క సరిహద్దు ప్రాంతం కావడంతో వైకాపా నాయకులు కర్నాటక మద్యాన్ని మండల వ్యాప్తంగా అమ్మకాలు చేస్తూ తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారన్నారు. గడేకల్లు కొండ ప్రాంతాల్లో విచ్చల విడిగా లక్షలాది రూపాయల పేకాట జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. మండల వ్యాప ్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టకపోయిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు బిల్లులు మంజూరు చేసి స్వాహా చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు. రైతు భరోసా కేంద్రాల బిల్లులు రాక అర్ధాంతరంగా దిష్టిబొమ్మలా కనిపిస్తున్నాయన్నారు. మండల వ్యాప్తంగా రహదారులన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నప్పటికి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోలేదన్నారు. సత్యసాయి మంచినీటి చెరువు ద్వారా 9 గ్రామాలకు నీరు చేరుతుందని అయితే నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లు చెడిపోయి ఆయా గ్రామాలకు స్వచ్ఛమైననీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంకా పలు అంశాలపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలియచేశారు.

# ఘనంగా యువనేత జిల్లా ఖోఖో ప్రెసిడెంట్ వై.భీంరెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, మే 12 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా ఖోఖో ప్రెసిడెంట్ వై.భీంరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు విడపనకల్లు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు వైకాపా నాయకులు మాలింగా, సుంకన్న, రామకృష్ణ, శీనా, ఓబులేసు, షబ్బీర్, రాజన్నస్వామి, దివాకర్‌గౌడ్, శ్రీనివాసులు, గాలెప్ప గారి బసవరాజుస్వామి, పుండుకురు సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెంబర్-1 రద్దు పట్ల హర్షం


బాణసంచా పేల్చి సంబరాలు చేసుకుంటున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు టౌన్, మే 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జిఓ నెంబర్-1ని హైకోర్టు రద్దు చేయడం పట్ల సిపిఐ నాయకులు హర్షం వ్యక ్తం చేస్తూ బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద మిఠాయిలు పంచుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు జగదీష్ మాట్లాడుతూ జిఓ నెంబర్-1ని సవాల్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. వాదోపవాదాల అనంతరం హైకోర్టు జిఓ నెంబర్-1ని రద్దు చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను హరించే విధంగా జిఓను తీసుకరావడం సిగ్గుచేటన్నారు. హైకోర్టు తీర్పుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నైతికబాధ్యత వహిస్తూ లెంపలు వేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలతో పాటు ప్రజాసంఘాలు, ఉద్యోగ, పౌరహక్కుల సంఘాలు జిఓ నెంబర్‌ను ఉపసంహరించుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హైకోర్టు తీర్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు మురళీకృష్ణ, మల్లయ్య, ఉమర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ పాలనపై ప్రజా స్వామ్యం గెలుపు

- తేదేపా రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవిత


మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, మే 12 ప్రభాతవార్త :** ఫ్యాక్షన్ పాలనపై ప్రజా స్వామ్యం గెలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. జీవోనెంబర్ 1పై హైకోర్టు తీర్పు పట్ల హర్షం ఆమె వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రాథమిక హక్కులను, రాజ్యాంగ భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు తీసుకుని వచ్చిన జీవో నెంబర్ 1 కొట్టి వేత ప్రజాస్వామ్య శక్తుల విజయమన్నారు. పాదయాత్ర,ర్యాలీ,సభలకు ఆటంకంకలిగించడం సరికాదన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని పేర్కొన్నారు. చిన్న ఉద్యమం చేసినా ఈ ప్రభుత్వం సహించడం లేదని వాపోయారు. ప్రశాంతంగా నిరసన తెలిపే హక్కుప్రజలకు, ప్రతిపక్షాలకుందన్నారు. ప్రజాస్వామ్యంలో హిట్లర్, ముసోలిన్ వంటి నియంత పాలన శాసనాలు చెల్లవని ఎద్దేవా చేశారు. జీఓ నెంబర్1 అడ్డంపెట్టుకుని రాక్షసపరిపాలన చేద్దామని కలలుకన్న ముఖ్యమంత్రి కలలు హైకోర్టు చెంప పెట్టులాంటిదన్నారు. ఇకనైనా రాజ్యాంగాన్ని చట్టాలను, గౌరవించి పరిపాలన చేయాలని వైసీపీ ప్రభుత్వంపై ఆమె మండి పడ్డారు. ఈ సమావేశంలో నాయకులు మాధవనాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, త్రివేంద్రనాయుడు, మావుటూరు గోపాల్, బాబుల్‌రెడ్డి, మారుతి వాసుదేవరెడ్డి, షాలు బాషా, సనావుల్లా, నిసార్, ఫయాజ్ రమేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజీబిజీగా గుండుమల


శుభకార్యంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, మే 12 ప్రభాతవార్త :** రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పే స్వామి శుక్రవారం బిజీబిజీగా గడిపారు. అల్లికెర గ్రామంలో దేవనాళమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ తీర్థప్రసాదాలను పొందారు. అనంతరం అగళి ఆర్‌కె.కళ్యాణ మండపంలో అమరాపురం శివరాజ్ బంధువుల వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం అగళికి చెందిన మారుతి గృహప్రవేశానికి హాజరయ్యారు. అనంతరం మధూడి గ్రామంలో తిప్పేస్వామి, రంగవాళ్లకు సంబంధించిన శుభ కార్యానికి హాజరయ్యారు. ఇరిగేపల్లి గొల్లహట్టిలో ఈరన్న గృహ ప్రవేశానికి హాజరయ్యారు. శిరాపట్టణంలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మారుతి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, తిప్పేస్వామి, రంగ, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ సర్పంచు లింగరాజు తదితరులు హాజరయ్యారు.

# ఈ నెల 19న పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ ప్రారంభం

**రామగిరి, మే 12 ప్రభాతవార్త :** పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా రామగిరి మండలంలోని రామగిరి స్టేడియం పరిశీలించి పత్రిక సమావేశం నిర్వహించిన సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పరిటాల రవీంద్ర మెమోరియల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషమైన విషయం క్రీడలను ప్రోత్సహించిన పరిటాల కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ నెల 19వ తేదిన జరగబోయే క్రికెట్ ప్రారంభోత్సవానికి మండలంలోనిప్రతి ఒక్క యువత, క్రీడాకారులు, పరిటాల అభిమానులు తరలించాలని కోరుకుంటూ క్రికెట్ మ్యాచ్ ఆడదాల్చినవారు ఎంట్రీ చిరి తేది 15/5/2023 సోమవారం సాయంత్రం 5:00 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరడమైంది. మండల స్థాయిలో గెలిచిన వారికి 10,000 రూపాయలు క్రికెట్ కిట్ ఇవ్వబడును. సూపర్‌లీగ్‌లో గెలిచిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50వేలు, మూడవ బహుమతి 25వేలు ఇవ్వబడునని ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రామగిరి మండలం ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎల్.శ్రీధర్‌నాయుడు తెలియజేస్తూ.. ఈ టోర్నమెంట్‌కార్యక్రమానికి కమిటీ సభ్యులను నిర్ణయించడం అయిందని, కమిటీ సభ్యులుగా కె.అరవింద్, కె.అనిల్‌కుమార్, ఇ.విజయ్‌కుమార్, బి.గణేష్, బి.రోషన్, చాంద్‌బాషా, బి.సందీప్‌కుమార్, మురళీ నిర్ణయించడమైంది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ సుధాకర్‌తోపాటు మండల కమిటీ నాయకులు, గ్రామ క మిటీ నాయకులు పరిటాల యూత్ పాల్గొనడం జరిగింది.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# తాండావాసిపై పిడియాక్ట్ ఎత్తివేయాలని ధర్నా

**గుత్తి, మే 12 ప్రభాతవార్త**

ఎక్సైజ్ అధికారుల అవినీతి కారణంగా ఓ తాండావాసిపై నమోదు చేసిన పిడియాక్ట్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహిస్తూ వారు కలెక్టరేట్‌కు వెళ్లేందుకు యత్నించగా వారిని గాంధీచౌక్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 25 మందిని అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్కడ సైతం వారు బూమ్లానాయక్‌పై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని నినాదాలు చేశారు.

07ATP12_07ATP12.qxd 12-05-2023 PM 11:45 Page 1



## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**తాడిపత్రి అర్బన్, మే 12 ప్రభాతవార్త**

అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్రశాఖ పిలుపు మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద చార్జ్‌షీట్ అమలు చేయాలని బిజెపి తాడిపత్రి పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణ పోలీసుస్టేషన్‌లో అభియోగ పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలను తుంగలోకి తొక్కుతున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులు, రైతులు, భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని చెప్పి వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అలాగే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిగా దశలవారిగా మద్యపాన నిషేదం చేస్తామని చెప్పారన్నారు. ఈ రోజు మద్యం ధరలను దశల వారిగా పెంచుతూ అలాగే నకిలీ బ్రాండ్లను తయారు చేస్తూ మద్యం ప్రియులను తీవ్ర అనారోగ్యానికి గురి చేస్తున్నారన్నారు. బస్సు చార్జీలు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, ఇంటి రిజిస్ట్రేషన్ పన్నులు అమాంతం పెంచి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను తమ సొంత పథకాలకు తరలించి ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి తీవ్ర అన్యాయం చేశాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, జిల్లా కార్యవర్గసభ్యులు సంజీవరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నా రంగనాయకులు, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, అనిల్‌స్వామి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ, ఎస్‌టి మోర్చా పట్టణాధ్యక్షులు సురేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిబి పేషంట్లకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ



కిట్లను అందచేస్తున్న ఫయాజ్‌బాష

**తాడిపత్రి అర్బన్, మే 12 ప్రభాతవార్త**

పట్టణంలోని షాదీఖానా ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో టిబి పేషంట్లకు పౌష్టికాహార కిట్లను ట్రస్ట్ అధినేత ఫయాజ్‌బాష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాష మాట్లాడుతూ నిరుపేదలై పలువురు టిబి పేషంట్లు పౌష్టికాహారం లేక ఇబ్బంది పడుతున్నారని వారిని దృష్టిలో వుంచుకుని కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఫయాజ్‌బాష ట్రస్ట్ ద్వారా రాబోయే రోజుల్లో నియోజకవర్గం నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఇలాంటి సేవా కార్య క్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెలా టిబి పేషంట్లకు ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం కిట్లను అందచేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే 50 మందికి పౌష్టికాహారం కిట్లను అందచేశామని ఆయన తెలిపారు. అర్హులు ఎవరైనా వుంటే నమోదు చేసుకుని ఈ ట్రస్ట్ ద్వారా లబ్ది పొందాలని ఫయాజ్‌బాష తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిబి పేషంట్లు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఫయాజ్‌బాష అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పల్లె

**అమడగూరు, మే 12 ప్రభాతవార్త**

మండలంలోని పూలకుంటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు నంజప్ప కుమారుని వివాహానికి తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో జరుగుతున్న ఈ వివాహ వేడుకకు పల్లె రఘునాథరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నంజప్ప కుటుంబసభ్యులు పల్లె రఘునాథరెడ్డిని సత్కరించారు. వివాహానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పార్లమెంట్ రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టిఎన్‌టియుసి నియోజకవర్గం స్టూడియో మూర్తి, మాజీ ఎంపిపి రామచంద్ర, టైలర్ రామాంజి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్, జవకల ఆది, సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తుమ్మిల్‌రెడ్డి, రాజారెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు శీన, రహంతుల్లా, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరం స్పందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**ఓబుళదేవరచెరువు, మే 12, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలపై సత్వరం స్పందించాలని ఎంపిడిఓ పోలప్ప సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని తంగేడుకుంట, అల్లాపల్లి, వెంకటాపురం, మిట్టపల్లి సచివాలయలం, వాటి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉద్యోగుల హాజరు పట్టిక, స్పందన రికార్డులను పరిశీలించారు. చౌడంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిష్టరును పరిశీలించి ప్రభుత్వం అందించే సేవలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులతో చర్చించి త్వతరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సంబంధిత ఉద్యోగులు స్పందించి సత్వరం సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, మే 12 ప్రభాతవార్త**

పట్టణంలోని సిబిరోడ్డులో వెలసిన శ్రీమార్కండేయస్వామి ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సందర్శించారు. ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శ్రీభద్రావతి బావనారుషీశ్వరుల కళ్యాణమహోత్సంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

## వృద్ధాశ్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన అగాపే ట్రస్ట్ సభ్యులు



వృద్ధాశ్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**యాడికి, మే 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రాఘవేంద్రకాలనీ కమలపాడు రోడ్డులో ఈ నెల 26వతేదీన శుక్రవారం నూతనంగా నిర్మించిన అగాపే వృద్ధాశ్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అగాపే వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు బి.ప్రసాద్ ఆహ్వానించారు. అగాపే సంఘం సభ్యులు మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్‌లను ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ఆహ్వానించడం జరిగిందని సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చేత పోస్టర్లను ఆవిష్కరించారు.

## చిరుధాన్యాలు కొనుగోలు చేస్తాం

**యాడికి, మే 12 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

రైతుల వద్దకే వచ్చి చిరుధాన్యాలు కొనుగోలు చేస్తామని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తనిఖీ చేయడానికి జిల్లా వ్యవసాయఅధికారి చంద్రానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో వుంటాయని ఎరువులు మోతాదుకు మించి వాడరాదన్నారు. అవసరమైన సూచనలు వ్యవసాయాధికారులు ఇస్తారన్నారు. పంట నమోదు సమయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. రైతులు చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం చూపాలన్నారు. రైతులు చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు సాగుచేసినట్లు అయితే ప్రభుత్వం రైతు చెంతకే వచ్చి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయసంచాలకులు నారాయణనాయక్, మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష, సహాయ వ్యవసాయాధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారి రేష్మ, రైతులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీమహాయజ్ఞమును విజయవంతం చేయండి

**తాడిపత్రిఅర్బన్, మే 12 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సర్వతోముఖాభివృద్ధి శాంతి సౌభాగ్యముల కోసం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 17వతేదీ వరకు విజయవాడలో నిర్వహిస్తున్న అష్టోత్తర శత కుండాత్మక (108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీమహాయజ్ఞము విజయవంతం చేయాలని తాడిపత్రి పట్టణ పురాతన ఆలయాలైన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి, ఆలూరుకోన, శ్రీఅశ్వత్థక్షేత్రం ఇఒ సుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, దేవాదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆరు రోజుల పాటు వివిధ భక్తి కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు హాజరై శ్రీలక్ష్మీమహాయజ్ఞమును వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అత్తారు జన్మదిన వేడుకలు

**కదిరి, మే 12 ప్రభాతవార్త**



అత్తారుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్‌బాషా జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి పూల బొకేలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా మాట్లాడుతూ.. తనపై అభిమానంతో ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావడం సంతోషించ దగ్గ విషయమని కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా నిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అత్తారు ఆధ్వర్యంలోకార్యకర్తలు, నాయకులు భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**ఓబుళదేవరచెరువు, మే 12, ప్రభాతవార్త**

మండలంలోని కొండకమర్ల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రేత్యక అధికారి రామక్రిష్ణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని నాలుగు మెయిన్, ఒక మినీ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసి లబ్ధిదారులతో ప్రభుత్వ సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సకాలంలో అందచేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం సమయపాలన పాటించి ప్రీ స్కూల్ నిర్వహణ చేపట్టాలని హెచ్చరించారు. ఆయన వెంట మండల సర్వేయర్ వినోద్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా వైసీపీ యువనేత వై.భీమరెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టిన అభిమానులు**



కేక్ కట్‌చేసి వైసీపీ యువనేత వై.భీమరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త** : వైసీపీ యువనేత వై.భీమరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి చిన్న తండాలో వైసీపీ నాయకులు వై.భీమరెడ్డి జన్మదిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎవరికి ఎప్పుడు ఏ కష్టమొచ్చినా మేమున్నాంటూ ఆదుకొంటున్న ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి కుటుంబ వారసుడు వైసీపీ యువనేత వై.భీమరెడ్డి ధానగుణం కల్గిన వ్యక్తని ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆర్.రాజు నాయక్, ఆర్.శ్రీనివాసులు నాయక్, ఆర్.రూపనాయక్ పాల్గొన్నారు.

## జీఓ నంబర్ 1 రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది

**-సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న**



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త** : జీఓ నంబర్ 1ను రద్దు చేస్తూ హైకోర్టు తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతునొక్కడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పద్ధతుల్లో జీఓ నంబర్ 1ను తీసుకొచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ప్రభుత్వ జీఓకు వ్యతిరేఖంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హైకోర్టులో పిల్ వేయగా విచారణ అనంతరం హైకోర్టు జీఓను కొట్టివేయడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వ ఇప్పటికైనా ప్రజల మనోభావాలను గౌరవించేలా నడుచుకోవాలిగాని అధికారం ఉందికదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయన్నారు. హై కోర్టు జీఓ నంబర్ 1ను రద్దు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## నాశిరకం మాంసం విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టండి

**-ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మోలక బాలరామాంజినేయులు**



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త** : ఉరవకొండ మటన్ మార్కెట్‌లో నాశిరకం మాంసం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మోలక బాలరామాంజినేయులు కోరారు. శుక్రవారం ఆయన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మటన్ మార్కెట్‌పై పశువైద్యులు, పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరుపడితే వారు చావుబతుకుల మధ్యవున్న గొర్రెలు, మేకలు, పొట్టేళ్లను సైతం వదలకుండా తీసుకొచ్చి వాటిని కోసి మాంసం విక్రయించి సొమ్ము చేసుకొంటూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని వాపోయారు. గొర్రెలు, మేకలను కోయడానికి ముందు వాటి ఆరోగ్యం గూర్చి పశువైద్యులు సర్టిపై చేసి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆమోదం తెలుపాల్సి ఉండగా ఇక్కడ వాటి ఊసే లేకుండా పోయిందన్నారు. దీంతో కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా అనారోగ్యంపాలైన గొర్రెలు, మేకలు కోసి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాశిరకం మాంసం విక్రయాల గూర్చి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పాల్తూరు ఆనందరాజు నిజాయితి

**-తనకు దొరికిన విలువైన మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగింత**

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త** : డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డులో దొరికిన 18వేల రూపాయలు విలువచేసే మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన ఉరవకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆనందరాజు అందరి మన్ననలు పొందుతున్నాడు. ఉరవకొండకు చెందిన వెంకటేష్ అనే యువకుడు పాల్తూరు మీదుగా శంకరబండకు పోయి తిరిగి వస్తూ తన వీవో ఆన్‌డ్రాయిడ్ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈక్రమంలోనే విధులు ముగించుకొని పాల్తూరు వెళుతున్న సమయంలో ఆనందరాజుకు సదరు మొబైల్ ఫోన్ దొరకడంతో విషయాన్ని ఉరవకొండ పోలీసులకు తెలియజేయగా వారు బాధితుడికి సమాచారం అందించి అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌కు రప్పించగా సీఐ వి.హరినాథ్ సమక్షంలో ఆనందరాజు బాధితుడు వెంకటేశులుకు మొబైల్‌ఫోన్ అప్పగించి తన నిజాయితీను చాటుకున్నాడు. దీంతో ఆనందరాజును సీఐ, ఇతర పోలీసు సిబ్బంది అభినందించగా బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశాడు. కాగా ఇదివరకు కూడా ఇదే తరహాలో ఆనందరాజుకు ఒక మొబైల్ ఫోన్ దొరకగా బాధితుడికి అప్పగించి ఉండటం విశేషంగా చెప్పాలి.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, మే 12 ప్రభాత వార్త** : మడకశిర పట్టణంలోని యాజవ కళ్యాణ మండపం ఆవరణంలో ఈ నెల 17వ తేదిన నిర్వహించే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను జయ ప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడకశిర యాదవ కళ్యాణ మండపంలో జరగబోయే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అంగరంగ వైభవంగా కనీవిని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆటంకం కిలిగించేందుకు కొంతమంది పార్టీ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నారని వారిని సమర్ధవంతంగా తిప్పికొట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, రిటైర్డ్ ఆర్‌డబ్ల్యూ ఇంజినీర్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు భీమరాజు, లక్ష్మినరసప్ప, రామాంజినేయులు, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, నజీర్, షౌకత్, సుబ్బారాయుడు, బూదిపల్లి జయరాం, రామచంద్ర, బాదిపల్లెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నర్సుల సేవా దృక్పథం శ్లాఘనీయం



నర్సులను సత్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, మే 12 ప్రభాతవార్త** : ఆసుపత్రుల్లో రోగుల పాలిట నర్సులు సేవాదృక్పథంతో చేస్తున్న సేవలు శ్లాఘనీయ మని వెలకట్టలేనివని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభు త్వాసుపత్రిలో శుక్రవారం రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నర్సులను సత్కరిం చారు. వక్తలు మాట్లాడుతూ కరోనా పరిస్థితుల్లో నర్సులు చేసిన సేవలను కొనియాడారు. ఆసుపత్రుల్లో డాక్టర్లతో సరిపడ నర్సులను నియమించాల్సిన ఆవశ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ కార్యదర్శి కాశీరావు, డాక్టర్లు రాముడు, సురేష్, నర్సులు నాగమణి, వరలక్ష్మి, జోత్స్న, అనిత, సురేఖ, శశికళ, సునీత, తస్లీం, విమల, శ్యామల, పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే పిడియాక్ట్ అమలు చేశాం-సెబ్ సిఐ వరలక్ష్మి



ఎక్సైజ్ సిఐ వరలక్ష్మి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, మే 12 ప్రభాతవార్త** : ప్రభుత్వ నిబంధనల మేరకు చట్టప్రకారం తాము మిద్దె తాండాలకు చెందిన బూమ్లానాయక్ అనే సారా విక్రేతపై పిడియాక్ట్ అమలు చేసినట్లు సెబ్ సిఐ వరలక్ష్మి వివరించారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సదరు నిందితునిపై సెబ్ సిఐ కార్యాలయం పరిధితో పాటు సివిల్ సర్కిల్‌లో కర్నూల్ జిల్లాలోను పలు కేసుల్లో నిందితునిగా వున్నాడన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చట్టప్రకారం అతనిపై వున్న కేసులు పరిశీలించిన పిమ్మట సదరు వ్యక్తిపై పిడియాక్ట్ అమలు చేశామన్నారు. గతంలో జక్కలచెరువు గ్రామానికి చందిన ఇరువురిపై పిడియాక్ట్ అమలు చేశామన్నారు. తమ పట్ల వస్తున్న ఆరోపణలు నిరాధారణమైనవి ఆమె ఖండించారు. నిబద్దతతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాము వ్యవహరించామని ఆమె వివరించారు.

## సచివాలయంలో పర్యవరణ జీవన శైలి



సచివాలయంలో పర్యవరణజీవన శైలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, మే 12 ప్రభాత వార్త** : శ్రీ సత్యసాయి జిల్లా డిఎఫ్ఓ రవీంద్రనాథ్‌రెడ్డి, పెనుకొండ ఎఫ్ఆర్ఓ శ్రీనివాసు లు రెడ్డి ఉత్తర్వుల మేరకు.. పర్యవరణ జీవనశైలి కార్యక్రమం రామగిరి సచివాలయంలో జరి గింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతిఒక్కరూ పర్యావర ణానికి దగ్గరగా జీవించాలని మొక్కల పెంపకం విరివిగా చేపట్టాలని అలాగే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా మానివేయాలని, నీటి వృథా తగ్గించి వర్షపు నీటిని ఆదాయచేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి సచివాలయం సిబ్బంది, సచివాలయ సెక్రెటరీ నరేంద్రశర్మ, సర్పంచు మీనుగ నాగరాజు, రామగిరి వెస్ట్ బీట్ ఎఫ్‌బిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ నైతికబాధ్యత



మొక్కలపై అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 12 ప్రభాతవార్త** : నేటి సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ సమతుల్యాన్ని పాటిం చి మొక్కల పరిరక్షణ బాధ్యతగా చేపట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరామెంట్ అన్న అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వాటి సంరక్షణ వల్ల పర్యావరణాన్ని పెంపొందించవచ్చన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి జగన్నాథ్, కరీముల్లా, బీట్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసిన సేవాదల్ అధ్యక్షుడు



మంత్రిని కలసిన కృష్ణారెడ్డి

**గోరంట్ల, మే 12, ప్రభాతవార్త:** అనంతపురం పట్టణంలో శుక్రవారం శుభకార్యంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ, జడ్పి ఛైర్మన్ గిరిజమ్మలను గోరంట్ల మండలం సేవదల్ అధ్యక్షుడు మిక్చర్ కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎన్‌టిఆర్ శత జయంతి సభ ఏర్పాటులో తేదేపా నేతలు



శత జయంతి ఉత్సవాలకు స్థలాన్ని పరిశుభ్రం చేస్తున్న తేదేపా నాయకులు

**మడకశిర టౌన్, మే 12 ప్రభాతవార్త** : మడకశిర పట్టణంలో 17న చేపట్టనున్న ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు తల మునకలవుతునా్రు. ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం వద్ద ఉత్సవ పనులను రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయ నేత గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో సత్యసాయి జిల్లా లీగ్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, గుండుమల మాజీ సర్పంచుచంద్రప్ప, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు భక్తర్ సాహెబ్ పట్టణ అధ్యక్షులు మనోహర్ తెలుగు యువత కార్యదర్శి రవికుమార్ తదితరులు శరవేగంగా పనులను ముందుండి చేపిస్తున్నారు. ఉత్సవాలకు తేదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వారసుడు ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు జిల్లా అధ్యక్షులు పార్థసారథి మాజీ మంత్రి పరిటాల సునీత, నిర్మల కిష్టప్ప తదితర అతిథులుగా హాజరు నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా ముందుండి పనులను పరుగు లెట్టిస్తు పర్యవేక్షిస్తూ తలమునకలవుతున్నారు.

## పశువైద్యశాలకు కొత్తవనం నిర్మించండి

**తాడిమర్రి, మే 12 ప్రభాతవార్త** : తాడిమర్రిలోని పశువైద్య శాలకు నూతన భవనాన్ని నిర్మించాలని రైతులు కోరుతున్నారు. దాదాపు 60 సంవత్సరాల క్రితం వైద్య శాల భవనం కూలడానికి సిద్దంగాఉంది. దాదాపు భవనం అంతా పై భాగం దెబ్బతినడంతో వర్షం వస్తే భవనం అంతాకారుతోంది. ప్రతి రెండు సంవత్సరాల కోసారి భవనంపై మరమ్మత్తులు చేయాల్సి వస్తోంది. భవనానికి చుట్టూ పైభాగమంతా పగుళ్ల ఏర్పడటంతో అప్పుడో ఇప్పుడో.. కూలే అవకాశం ఉందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు భవనంతో విధులు నిర్వర్తించాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు నూతన భవనాన్ని మంజూరు చేసి పశువులకు సేవలు అందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

